శిథిల మందిరం

ఆరేళ్ళనుంచి తాలూకా ఆఫీసులో అటెండరు పని చేస్తున్నా, కామేశ్వరరావుకి ప్రమోషనే కాలేదు, చేస్తూన్న ఉద్యోగం కూడా ఖాయం కాలేదు. రోజు రోజూ క్రుంగిపోతున్నాడు. తెచ్చుకునే జీతంరాళ్ళు నెలలో ఇరవైరోజుల కయినా రావడంలేదు. భార్యను, తన ఇద్దరు పిల్లలతోసహా పుట్టింటికి పంపేద్దామనుకుంటే, రైలు కర్చులకుకూడా డబ్బు మిగలనందువల్ల ఏనెల కానెల ఆమె ప్రయాణం, వాయిదా పడుతూనే ఉంది. ఏమి చేయడానికీ మతి పాలుపోవడంలేదు. స్కూలు ఫైనలు ప్యాసయినా సర్వీసు కమిషన్ ప్యాసయితేనే గాని తనకు గుమాస్తా ఉద్యోగం దొరకదని అతనికి తెలుసు; కాని, అతని మనసు బండబారిపోయింది. సర్వీసు కమిషన్ ప్యాసవుదామన్న ధ్యాస కూడా అతనికి లేదు. బంట్రోతుజీతంకన్నా తక్కువా, గుమాస్తా పనికన్నా ఎక్కువా అయిన, ఆ అటెండరు ఉద్యోగాన్నే ఈ ఆరేళ్ళనుంచీ చేస్తున్నాడు.

ఆ వేళ శనివారం. కామేశ్వరరావు అధికారులకు వెళ్ళే ఉత్తరాలకు సర్వీసు స్టాంపులు హడావిడిగా అంటిస్తున్నాడు. ఆఫీసులో గుమాస్తాలు ఎవరి పని వారు చూచుకుంటున్నారు. తహసీల్దారుగారు కూడా ఆఫీసు గదిలో కూర్చొని హెడ్ గుమాస్తా తయారుచేసిన ప్రోగ్రెస్ రిపోర్టు చదువుకుంటున్నారు. ఇంతలో పోస్టుబంట్రోతు తహసీల్దారు గదిలోకి వచ్చి, "కామేశ్వరరావు ఎవరండీ?" అని తన చేతిలోని టెలిగ్రాంని ఒకసారి చూచుకున్నాడు.

"అటెండరు; లోపల ఉంటాడు వెళ్లు" అని తహసీల్దారు మళ్ళీ తన కాగితాల వేపు దృష్టి మళ్ళించాడు.

పోస్టుబంట్రోతు యిచ్చిన టెలిగ్రాం కామేశ్వరరావు చదువుకొని, తన కళ్ళను తానే నమ్మలేక మళ్లీ చదివాడు, మళ్లీ చదివాడు. నాలుగయిదుసార్లు గబగబ చదివాడు. పోస్టుబంట్రోతుకి ఏమయినా ఇద్దామని జేబులు తడుముకున్నాడు; కానీ కూడా దొరకలేదు. ప్రక్కనున్న గుమాస్తాను ఒక పావలా బదులు అడిగాడు. అతను ఒక అణా ఇచ్చాడు. ఆ అణా పోస్టుబంట్రోతుకిచ్చి "రేపు మళ్ళీ కనపడు." అని కామేశ్వరరావు మళ్ళీ టెలిగ్రాం చదువుకున్నాడు. ఇంతలో ఆఫీసు బంట్రోతువచ్చి తహసీల్దారుగారు పిలుస్తున్నారని చెప్పి కామేశ్వరరావుని తీసుకుపోయాడు. కామేశ్వరరావుని చూడడంతోనే తహసీల్దారు, "ఏమోయ్! టెలిగ్రాంలు తెప్పించుకుంటున్నావు; ఏమిటి కథ?" అన్నాడు.

"మా పెదనాయనగారి వద్దనుంచి వచ్చిందండీ! ఆయనకు చాలా సుస్తీగా వుందట."

"అయితే, వెళ్తావన్నమాట!"

"ఆ! వెళ్ళాలండీ."

"నీ కింకా ఉద్యోగం ఖాయం కాలేదన్న మాట తెలుసునా?"

"తెలుసునండీ!"

"వెళ్ళడానికే నిశ్చయించుకున్నావా?"

"తప్పదు వెళ్లితీరాలండీ."

శ్రీ వంటెత్తు

"నీదగ్గర ఉన్న రికార్డు పూర్తిగా హెడ్ గుమస్తాకు అప్పజెప్పి మరీ వెళ్ళు."

"అలాగేనండి."

"ఎరియర్సు పూర్తిజేయాలి."

"తిరిగి వచ్చాక పూర్తిచేస్తానండి."

"అలా కుదరదు. ఎరియర్సు పూర్తిచేయకుండా వెళ్ళావంటే, నీ ఉద్యోగం ఊడిపోతుంది; తెలుసునా?"

"పోనీలెండి." అని కామేశ్వరరావు అనేసరికి తహసీల్దారు నిర్ఘాంతపోయాడు. అతని నోటంట అలాంటిమాట వస్తుందని తహసీల్దారు కలలోనైనా అనుకోలేదు.

"ఏదీ, ఆ టెలిగ్రాం?" అని తహసీల్దారు కామేశ్వరరావు చేతిలోని టెలిగ్రాం పుచ్చుకొని చదివి, "అయితే, అతని ఆస్తంతా నీకు కలుస్తుందన్నమాట!" అన్నాడు.

"ఔను."

"ఎంత ఉంటుంది?"

"సుమారు అయిదులక్షలుంటుంది."

తహసీల్దారుకి నోటమాట రాలేదు. అప్రయత్నంగా అతను, "అలా కూర్చో!" అని కామేశ్వరరావుకి కుర్చీ చూపించాడు.

కుర్చీలో కూర్చోడానికి కామేశ్వరరావు తటపటాయిస్తుంటే, "మరేమీ, భయం లేదు; అలా కూర్చో! ఈవేళనుంచి నువ్వు లక్షాధికారివి కదా!" అని తహసీల్దారు మందహాసం చేస్తూ అనగానే కామేశ్వరరావు మొండి చొరవతో కుర్చీలో కూర్చున్నాడు. ఇంతవరకూ కామేశ్వరరావు చక్కగా ఉద్యోగం చేసినందుకు తహసీల్దారు అతణ్ణి అభినందించడం మొదల్బెట్టాడు. ఆఫీసు టైమ్ అయ్యేవరకూ, కామేశ్వరరావు తహసీల్దారు గదిలోనే ఉండిపోయి ఏదో పిచ్చాపాటీ చెప్పుతూ కాలక్షేపం చేసి తరవాత ఇంటికి వచ్చేశాడు.

* * *

కామేశ్వరరావు టెలిగ్రాం అందిన మర్నాడే పట్నం చేరుకొని, మరణశయ్యమీద ఉన్న పెదతండ్రిని కలుసుకున్నాడు. కామేశ్వరరావు రాగానే రిజిష్టరు చేసిన వీలునామా చేతికిచ్చి అతని పెదతండ్రి శాశ్వతంగా కళ్లుమూశాడు. పెద్దలెందరో సానుభూతి సందేశాలు పంపారు. కొందరు స్వయంగావచ్చి కామేశ్వరరావుకి తమ సంతాపాన్ని, తెలిపి వెళ్లిపోయారు.

తన పెదతండ్రి చనిపోయి ఆ వేళకు సరిగా పదిహేనురోజులయింది. కామేశ్వరరావు ఆఫీసుగదిలో ఒంటరిగా కూర్చొని ఏవో కాగితాలు చూచుకుంటూండగా, 200 రూ. విడినోట్లు బల్లమీదపెట్టి డబ్బు ముట్టినట్టు రశీదురాసి కామేశ్వరరావుని సంతకం చెయ్యమన్నాడు గుమస్తా రామయ్య. "ఏమిటిది?" అని కామేశ్వరరావు అనేసరికి గుమస్తా—

"హైరోడ్‌లోఉన్న మన మేడలో క్రిందభాగంలో ఉన్నవారు ఈనెల అద్దె పంపారు." అన్నాడు రామయ్య.

"మొత్తం మన మేడకు అద్దె ఎంత వస్తూంది." అని కామేశ్వరరావు అనేసరికి, "నెలకు ఆరువందలు" అన్నాడు రామయ్య.

కామేశ్వరరావు ఎందుకో ఆగిపోయాడు, మరి మాటాడలేకపోయాడు. భరించరానంత ఇంటి అద్దె యిచ్చుకుంటూన్న వాని ముఖంలాగ అతనిముఖం పాలిపోయింది.

"ఎన్నాళ్ళనుంచి వీరు ఇంత అద్దె ఇచ్చుకుంటున్నారు?" అని నీరసంగా అన్నాడు.

"అబ్బో! ఇప్పటినుంచా? పదిసంవత్సరాలనుంచి మన మేడలో మొత్తం మూడు భాగాల్లోనూ ఈ పన్నెండుగురూ ఉంటున్నారు. మనిషికి నె 1 కి 50 రూ. అయింది. ఎంత రాయితీ! ఈ ఇల్లు విడిచి పెడితే, మళ్లీ ఇలాంటి ఇల్లు వాళ్ళకి దొరకొద్దూ?" అన్నాడు రామయ్య.

కామేశ్వరరావు మాటాడకుండా ఒకనిముషం ఆగి, "సరే, మన మేడలో మొత్తం పన్నెండుగురు కదూ, ఉన్నారన్నావు?" అన్నాడు.

"ఔనండి."

"ఒక్కొక్కళ్లు 50 రూ. చొ॥న ఇస్తున్నారా?"

"ఔనండి."

"ఈ రోజు మొదలు ఒక్కొక్కళ్లు 25 రూ. కంటె ఎక్కువ ఇచ్చుకోనక్కర్లేదు. ఈ రెండు వందలూ పంపినవాళ్ళకి 100 రూ. తిరిగి ఇచ్చివెయ్యి. పై రెండు అంతస్థుల్లో ఉన్నవాళ్ళతో కూడా చెప్పు; మనిషి 1 కి నెలకు 25 రూపాయలే అని" అని కామేశ్వరరావు అనేసరికి రామయ్య ముఖం వాల్చేశాడు. కామేశ్వరరావు రామయ్యవంక చూడకుండానే తన కాగితాలు చూసుకోసాగాడు. కాస్సేపుండి, మెల్లగా రామయ్య, "అయ్యా! ఒక మాట వినాలి మీరు.. అద్దె తగ్గించమని వారు అడక్కుండానే, మీరు చెరిసగం అద్దె ఒకేసారి తగ్గించడం చాలా ప్రమాదం" అన్నాడు.

"మరేమీ, భయం లేదు. నేను చెప్పినట్టు వెంటనే చెయ్యి. వారు అడక్కుండానే, మనంతట మనమే అద్దె తగ్గిస్తే ప్రమాదమెందుకొస్తుంది? చాలా సంతోషిస్తారు."

"అలా కాదండీ! ఒక్కసారే ఇంత అద్దె తగ్గిస్తే, ఏదైనా అనుమానపడతారేమో అని నా భయం."

"ఎందుకు, అనుమానం? అద్దె తగ్గిస్తే అనుమానపడి ఇల్లు విడిచిపెట్టి పారిపోతారా? పిచ్చివాడివలె ఉన్నావు. లేనిపోని అనుమానాలు పెట్టుకొని బాధపడకు, వెళ్ళు. వారితో ఈవేళే చెప్పు" అని కామేశ్వరరావు మళ్లీ తన దృష్టి కాగితాలవేపు మళ్లించాడు. రామయ్య మళ్ళీ మాటాడకుండా తన యింటికి వెళ్లిపోయాడు.

* * *

చిరబురలాడుతూ రామయ్య మంచం మీద కూర్చున్నాడు. "అన్నం పెట్టమన్నారా?" అని భార్య లక్ష్మి అడిగింది.

"ఆ! తగలెయ్యి" అని భార్యకు సమాధానమిచ్చి కట్టుకున్న బట్టలు విప్పుకోకుండానే అతను మంచంమీద పడుకున్నాడు. లక్ష్మి అన్నం వడ్డించి రామయ్యను కేక

శిధిల మందిరం

చేసింది. రామయ్య మనసు మనసులో లేకుం డానే అన్నం తిని, ఒక నిముష మయినా ఇంట్లో కూర్చోకుండానే, వీధిలోకి వెళ్లి పోయాడు. తాను అద్దెలు వసూలు చేయ వలసిన మేడదగ్గరికి వెళ్లి, వాచరుని పిల్చి, "లోపల అందరూ ఉన్నారా?" అని అడి గాడు.

"ఏమోనండి బాబూ! లోపలికెళ్లి చూసి రమ్మన్నారా?" అని, వాచరు సమాధాన మిచ్చాడు.

"అక్కర్లేదు. నేనే వెళ్తాను." అంటూనే రామయ్య సరాసరి క్రింద అంతస్థులోఉన్న భాస్కరం దగ్గరికి వెళ్ళి, "మీ భాగంలో ఉన్న వారందరూ ఉన్నారాండీ" అన్నాడు.

"ఇప్పు డెక్కడుంటారయ్యా! సాయం కాలం ఆరు దాటాలి."అన్నాడు భాస్కరం.

"దానికేమిగాని, మీరు ఇందాక ఈ నెల అద్దె రెండువందల రూపాయలూ వూ యజమాని దగ్గరికి పంపారు కదూ!

"ఔను."

రెండువందలు అవసరంలేదు. ఇక్కడ నుంచి నెలనెలా వందరూపాయలు చాలు."

"ఆ! వందరూపాయలు చాలా? ఎవ రన్నారు?" అని భాస్కరం ఆశ్చర్యంగా రామయ్యకేసి చూస్తూ అన్నాడు.

"ఇంకెవరు? మా కొత్తయజమాని! మొత్తం మూడు అంతస్థులకూ మూడువందలే పుచ్చుకుంటాడట! జరిగిన నెలనుంచీ ఈ పద్ధతి అమల్లోపెట్టమని ఆయన అర్డరు; కాబట్టి, మీరు పోయిననెల అద్దె రెండు వందలు పంపారు కదూ! వందరూపాయలే తీసుకున్నాడు. తక్కిన వందా ఇదిగో! తీసుకొని తక్కినవారికి ఇచ్చేయండి." అని వందరూపాయలూ రామయ్య భాస్కరం చేతిలో పెట్టాడు. భాస్కరం తన కళ్ళు తానే నమ్మలేకపోయాడు. "నెలకు పాతిక రూపాయలు! సంవత్సరానికి మూడు వందలు! అబ్బ! ఎంత సొమ్ము!" అని తనలో తానే పొంగిపోయాడు. "కాస్త కాఫీ తీసుకుంటారా!" అని రామయ్యని అడిగాడు గాని, "తర్వాత, వస్తాను లెండి." అంటూ రామయ్య వెళ్లిపోయాడు. వెళుతూ వెళుతూ, అతను "పై భాగాల్లో ఉన్నవారికికూడా చెప్పండి." అని భాస్క రాన్ని హెచ్చరించి మరీ వెళ్ళాడు.

భాస్కరానికి నిముషాలు, సంవత్సరా ల్లాగ గడుస్తున్నాయి. సాయంకాలం ఎప్పు డవుతుందా, అద్దెకు ఉన్నవా రందరితోనూ ఈ శుభవార్తమానం ఎప్పుడు చెప్పుదామా, అని అతని మనసు తహతహ లాడుతూం టుంది. కింది అంతస్థులో ఉన్న వారిలో ఒక డయిన వెంకట్రావు వచ్చాడు. అతను ఆవ రణలో అడుగుపెట్టగానే భాస్కరం అతని

(53-వ పేజీ చూడండి)

భర్త:-ఎందుకే? కుర్రాణ్ణి అల్లా చావ బాదేస్తున్నావ్!

భార్య:- నాలుగు సార్లు పిల్చినా మీరు పలుకరాయె! నేను మాత్రం ఏం చేయను?

—శ్రీ వి. రామారావు (రామచంద్ర పురం)



R.P. 109-50 TL
రెక్సోనా ప్రొప్రయిటరీ లిమిటెడ్‌వారి తరపున ఇండియాలో తయారుచేయబడినది

శిథిల మందిరం

(14-వ పేజీ తరువాయి)

దగ్గరికి పరుగెత్తుకు వెళ్ళి—

"వెంకట్రావుగారూ! వెరీ గుడ్ న్యూస్ !" అన్నాడు.

"అవును; నెహ్రూ చాలా బాగా చెప్పాడు. అబ్బ! ఎన్నాళ్ళకి ఆంధ్ర రాష్ట్రం! పొట్టిశ్రీరాములుగారు పుణ్యం కట్టుకుంటేనేగాని మూల విరాట్టులు కదిలారేకాదు-" అని చంకలోని ఆంధ్రపత్రిక తీసి భాస్కరానికి యిస్తూ ఇంకా ఏమో చెప్పబోతూంటే-

"ఉండవయ్యా! రాష్ట్రమూ, నువ్వూనూ, ఇప్పుడు మనిషికి నెల 1 కి 25 రూ. మిగిలాయి! ఇలా జరుగుతుందని మన జన్మలో అనుకోలేదు." అన్నాడు భాస్కరం.

"నెలకు పాతిక రూపాయలే! అజేలా గండోయ్ !"

"మన ఇంటికి కొత్త యజమా నిచ్చాడు. ధర్మాత్ముడిలాగున్నాడు, పాపం! మూడు భాగాలకీ మూడువందలే తీసుకుంటానని కబురు చేశాడు."

"నిజమా?"

"నిజమా, అని మెల్లగా అంటారేమిటి? కిందటి నెల అద్దె మేము రెండు వందలూ ఈ వేళే పంపించాం. తిరిగి వంద రూపాయలు మాకు పంపించేస్తూ ఈ కబురు గుమస్తా రామయ్య ద్వారా పంపాడు. ఇవిగో అతను పంపించిన రూపాయలు!" అని భాస్కరం, వెంకట్రావుకి, వంద రూపాయల నోట్లు చూపించాడు.

"బాగావుంది. మనమందరం రేపటి ఆదివారం ఆయన ఇంటికి వెళ్ళి థాంక్సు చెప్పాలి."

"ఓ! అభ్యంతరం లేకుండా." అని భాస్కరం మనసారా అన్నాడు. వెంకట్రావు మేడమీదికి వెళ్ళిపోయాడు.

* * *

మేడకొత్త యజమాని అద్దె చెరి సగానికి తగ్గించిన సంగతి, ఆవేళ రాత్రే అద్దెకు ఉన్నవారందరికీ తెలిసింది. రాత్రి పది గంటలవరకూ అద్దెయిస్తూన్న వారందరూ ఒకే చోటికి చేరి, తమ కొత్త యజమాని కబుర్లే మాటాడుకున్నారు. ఉన్నట్టుండి, మొదటి అంతస్థులో అద్దెకు ఉన్నవారిలో ఒకడయిన, సుబ్బారావు, "ఇదేదో చిత్రంగా ఉంది. ఒక్కసారి చెరిసగం అద్దె తగ్గించాడంటే, ఏదో కారణ ముండి తీరాలి! మీరేమన్నా సరే; కాని, నాకు అనుమానంగానే ఉంది" అన్నాడు.

"చాల్లేవయ్యా! నీ అనుమానాలు ఎప్పుడూ ఉండనే ఉంటాయి. పుణ్యాత్ముడు పిలిచి భోజనం పెడితే, ఎంగిలి కూడేమో అనుకున్నాడట, నీలాంటివాడే" అని వెంకట్రావు, కసిరి కొట్టినట్టు అన్నాడు.

"ఉండండి, ఉండండి, కాస్త ఆలోచించండి. కొత్త యజమాని అద్దె తగ్గించాడంటే ఏదో కారణం ఉండకపోదు; అందులోనూ, మనం అడక్కుండానే తగ్గించినాడు కాబట్టి తప్పకుండా ఆలోచించవలసిన విషయమే!" అన్నాడు పై అంతస్థులో ఉన్న ధర్మారావు.

"అలాగయితే, ఆ ధర్మసందేహ మేమిటో చెప్పకూడదూ!" అని కొంచెం, కటువుగా భాస్కరం అనేసరికి - "నాకూ అనుమానంగానే ఉంది. మేమున్న రెండో అంతస్థులో స్నానాలగది, రెండు మూడు చోట్ల బీటలు పడింది. అది ఎప్పటికైనా మేడకు ప్రమాదమే! ఇది ముందుగానే తెలుసుకొని, మన కొత్త యజమాని, మనం పారిపోతామేమో అని భయపడి అద్దె తగ్గించి ఉంటాడే కాని, పట్టనే మనమీద, దయతలచి కాదు" అని సూర్యారావు అన్నాడు. తన వాదానికి బలం కలిగిందికదా అనుకొని ధర్మారావు ధీమాగా కూర్చున్నాడు.

"స్నానాల గదిలో బీటలు పడినంత మాత్రాన మేడకూలిపోతుం దనుకోడం వెర్రితనం" అని భాస్కరం సమాధానమిచ్చాడు.

"ఆ బీటలు, వెల్లబీటలు. వెల్ల చిక్కగా కలిపి గోడలకు వేస్తే, గోడలకు బీటలు పడినట్టు కనబడుతుంది. అంతే గాని, దీనికే ఏదో తర్జన భర్జనపడి మనసు పాడుచేసుకోవడం పిచ్చితనమే అవుతుంది" అని వెంకట్రావు అన్నాడు.

"ప్రమాద మేదైనా వచ్చిన తర్వాత, మన తర్కాలెందుకు పనిచేస్తాయి? కాబట్టి తొందరగా మేలుకుంటేనే మంచిది. అంటిపెట్టుకొని ఉండడానికి ఇది గాని మన సొంత యిల్లా? యజమాని ఎప్పుడు పొమ్మన్నా పోవలసినవారమే!" అని పై అంతస్థులో ఉన్న మోహనరావు అన్నాడు.

"మోహనరావు మాటలు తీసిపారవేయడానికి వీలులేదు. డబ్బు పారేస్తే బోలెడన్ని కొంపలు!" అన్నాడు వీరాస్వామి.

"మీ రేమనుకున్నా సరే, నేనుమాత్రం ఎల్లుండి నా భాగం ఖాళీచేస్తున్నాను. ప్రాణాలుంటే బలుసాకు తిని బ్రతకొచ్చు" అన్నాడు సుబ్బారావు.

"నేనుకూడా అవాడే వెళ్ళిపోతాను. మా బావమర్దిఉన్న ఇంట్లో భాగం ఖాళీగా ఉందట కూడాను." అన్నాడు ధర్మారావు.

"నే నేనా ఉండిపోయేవాణ్ణి? రేపు సాయంత్రానికి నేనూ ఏదో చూచుకుంటాను." అన్నాడు సూర్యారావు.

"మీ రందరూ బ్రతికేవాళ్ళూను, నేను చచ్చేవాణ్ణినా? అనుమానంతో ఇంట్లో ఉండడ మెందుకు? నేనూ వెళ్ళిపోతాను." అని వెంకట్రావు అన్నాడు. భాస్కరం కూడా వారి దారిలోనే పడ్డాడు. రెండు రోజుల్లో ఇల్లు కాళీ అయింది. అందరూ ఒక్కసారి ఇల్లు విడిచిపెట్టగానే ఆ వీథంతా అందరూ అన్ని విధాలగా చెప్పుకున్నారు. ఇల్లు కాళీఅయి సంవత్సరం దాటినా, ఒక్కళ్ళయినా అద్దెకు దిగిన పాపాన పోలేదు. నెలలు గడిచేకొద్దీ ఆ యింటిమీద కథలుకూడ పెరుగుతూనే ఉన్నాయి. ఏ లోపమూ లేకపోయినా, దానికి 'శిథిలమందిరం' అని పేరు వచ్చింది. దాన్ని యేమిచేయాలో మన కామేశ్వరావు మనస్సుకికూడ తేటపడలేదు.

★

రవి సోప్

మీ ముఖ వర్చస్సును కాపాడి విలాసమును పెంపొందించును.

సోల్ ఏజంట్లు:

ది న్యూ స్టార్ & కో

తండియార్పేట : మద్రాసు-21

రత్నపురుషవేషం

మవర్నము, క్యాల్షియముల కలిపి తయారుచేయబడినది. శుక్లనష్టము, గుండెదడ, నరముల బలహీనము అతిమూత్రము మొ॥ మహా వ్యాధులను హరించును. బలమును, కాంతిని, ధాతుపుష్టిని, యిచ్చును అనేక యోగ్యతా పత్రాలు కలవు. డబ్బా రు. 3-12-0 వి. పి. రు. 1-0-0.

ఇండియన్ మెడిసన్ హౌస్,
లక్ష్మీటాకీసు రోడ్డు - విజయవాడ-2.

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహామచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, కేటలాగు ఉచితం. జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.